

## తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

**బెల్లంపల్లి, మహా :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులకు 4వరోజు దాత కీర్తిశేషులు హరికిషన్ సోనీ కుటుంబసభ్యుల సహకారంతో అంబలి పంపిణీ చేశారు. దాతల సహకారంతో ప్రతిరోజు అంబలి పంపిణీ ఉంటుందని 400 మందికి పైగా ఉచితంగా అంబలి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో నాయకులు గెల్లీ జయరాం యాదవ్,నాగుల లింగయ్య,గురుస్వామి గరిగె రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాంలో హమాలీల సమస్యలపై సమావేశం

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లిపట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పిడిఎస్ గోదాంలోహమాలీల సమస్యలపై విస్తృత స్థాయి సమావేశంను సోమవారం నాడు నిర్వహించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ అధికారులు,గోదాంసిబ్బంది,హమాలీ సంఘం ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు. సమావేశంలో హమాలీలకు సంబంధించిన ముఖ్య సమస్యలు అయిన కూలి రేట్ల పెంపు,పనిగంటల వ్యవస్థ, బరువుల మోసే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు, భద్రతా ఏర్పాట్లు,తాగునీరు, విశ్రాంతి సౌకర్యాల లేమి వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.హమాలీలు తమసమస్యలను స్పష్టంగా వెల్లడించగా, అధికారులు వాటిపై స్పందిస్తూ సమస్యలను పరిష్కరించారు.ప్రత్యేకంగా కూలి రేట్ల విషయంలో ఉన్న అసమానతలను సరిచేసి, న్యాయమైన రేట్లు అమలు చేయాలని నిర్ణయించారు. హమాలీకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, పని పరిస్థితులను మెరుగుపరచడం, భద్రతా ప్రమాణాలను పాటించడం వంటి విషయాల్లో కూడా స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు గెల్లి రాజలింగు, సిబ్బందిలు సమ్మయ్య,నాగరాజు, శంకర్,రాజ్ కుమార్ తో పాటు హమాలీ సంఘం నాయకులు, మిగతా కార్మికులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన సేవలు

### మున్సిపల్ చైర్ పర్సన్

ఆదిలాబాద్ మహా : ప్రయివేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించడంజరుగుతుందని ప్రజలు ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రత్యేక ప్రణాళికల 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శాంతినగర్ లోని పుత్లీబౌలి అర్బన్ హెల్త్ సెంటర్లో స్పెషలిస్ట్ హెల్త్ క్యాంపు ను ఆమె ప్రారంభించారు. అనంతరం ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు చైర్పర్సన్ను కలిసి వారి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తన వంతుగా ఆశాలకు సహకారం అందిస్తానని చైర్పర్సన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్మాట్లాడుతూ.ప్రభుత్వం ప్రజాల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 99రోజుల ప్రత్యేక ప్రణాళికలతో స్పెషలిస్ట్ వైద్యులతో శిబిరాలను నిర్వహించి వారికి వైద్య సేవలను అందిస్తుందన్నారు. పుత్లీబౌలి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రయివేట్కు ధీటుగాఉందని, ఇక్కడ పరిశుభ్రత, వైద్యుల తీరు బాగుందని కొనియాడారు. డబ్బులున్న వారుప్రయివేట్ వైద్యం చేసుకుంటారని.. అదే కూలీ పనులు చేసుకునే వారికి ప్రభుత్వ ఆస్పత్రులే దిక్కని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయివేట్లో లభించే అన్ని రకాల టెస్టులు ఇక్కడ ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ ఓ డాక్టర్ సాధన, స్థానిక కౌన్సిలర్ నజీర్,శ్రీకాంత్ స్పెషలిస్ట్ వైద్యులు సందీప్ కుమార్, దీపక్, ఆస్పత్రి నర్సింగ్ ఆఫీసర్ చంద్రకళ, సీఓ నవీన్ కుమార్, నాయకులు బండారి సతీష్, ,మనోజ్ ,తౌఫిక్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఓబీ కంపెనీ దుర్ఘలో దుర్ఘటనకు పరిహారం..

### మృతుని కుటుంబానికి రూ.57 లక్షలు.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం..

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలోని విపిఆర్ అనుబంధ దుర్గా ఇన్ఫ్రా ఓబీ కంపెనీలో ఆదివారం జరిగిన ఘోర ప్రమాదానికి సంబంధించి కార్మిక సంఘాలు, యాజమాన్యం మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఎందుకు సంబంధించి కార్మిక నేతలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు ఏరియాలో ఆదివారం సాయంత్రం ఓసీ2లో స్కానియా డంపర్ టైరు పేలిన ఘటనలో బీహార్కు చెందిన కార్మికుడు మొహమ్మద్ సర్ఫెజ్ (40) మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి వరకు కొనసాగిన చర్చల అనంతరం సింగరేణి అధికారుల మధ్యవర్తిత్వంలో వ్రాతపూర్వక ఒప్పందానికి చేరుకున్నారు. ఒప్పందం ప్రకారం మృతుని కుటుంబానికి వర్క్‌మెన్ కాంపెన్సేషన్, ఎక్స్‌గ్రేషియా కలిపి మొత్తం రూ.57 లక్షలు చెల్లించనున్నారు. ఇందులో రూ.43 లక్షలను నెల రోజుల్లోగా కార్మిక సంఘాల సమక్షంలో నేరుగా కుటుంబ సభ్యులకు అందజేయాలి. మిగిలిన సుమారు రూ.14 లక్షల వర్క్‌మెన్ కాంపెన్సేషన్‌ను కార్మిక శాఖ ఆధ్వర్యంలో చట్టపరంగా చెల్లించే ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయించారు. అలాగే మృతదేహాన్ని స్వగ్రామమైన బీహార్ రాష్ట్రంలోని వైశాలి



జిల్లా మజియా గ్రామానికి తరలించడం, అంత్యక్రియల ఖర్చులను కంపెనీ భరించడం, మణుగూరులో కాంట్రాక్ట్ కొనసాగినంతకాలం కుటుంబానికి జీతం చెల్లించడం వంటి అంశాలు కూడా ఒప్పందంలో చేర్చారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించి వారు పూర్తిగా కోలుకునేలా చూడాల్సిన బాధ్యత యాజమాన్యానిదేనని స్పష్టం చేశారు. ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని కార్మిక సంఘాలు సింగరేణి, ఓబీ కంపెనీ యాజమాన్యాలను డిమాండ్ చేశాయి. తరచుగా రక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించాలని కూడా సూచించాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు వై రాంగోపాల్, ఐఎన్టీయూసీ నాయకుడు వత్సవాయి కృష్ణంరాజు, ఐఎఫ్టీయూ నాయకుడు ఎస్.డి నాసర్ పాషాలు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి న్యాయం చేయాలనే మానవతా దృక్పథంతో అఖిలపక్షాల ఆధ్వర్యంలో కృషి చేశామని తెలిపారు. చర్చలను సానుకూలంగా నడిపిన ఏరియా జీఎం దుర్గం రామచందర్, డీజీఎం (పర్సనల్) రమేష్, పీకే ఓసీ ప్రాజెక్టు అధికారి రమేష్, వైద్యులు, దుర్గా ఓబీ కంపెనీ మేనేజర్ లు బిపిన్, సునీల్ తదితరులకు కార్మిక నేతలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరు సీఐ నాగబాబు ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహానికి శవపంచనామా నిర్వహించి, వందపడకల ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం అంబులెన్స్ ద్వారా స్వగ్రామానికి తరలించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్, పర్సనల్ విభాగం అధికారులు ఎస్. శ్రీనివాస్, రామేశ్వర్, వంశీ, కిరణ్, బీజేపీ నాయకుడు జంపన సీతారామరాజు, కార్మిక సంఘాల నాయకులు మేకల ఈశ్వర్, శనిగరపు కుమారస్వామి, సురేందర్, సిలువేరు గట్టయ్య, షేక్ అబ్దుల్ రవూఫ్, అంగోత్ మంగీలాల్, ఓబీ వర్కర్స్ యూనియన్ నాయకులు మధుబాబు, హరి, రవి తదితరులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## పారిశుధ్ధ్య పనులను పరిశీలించిన కిష్టారం సర్పంచ్ రాజేశ్వరి



**సత్తుపల్లి, మహా.** ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా నీటి సదుపాయం కల్పించడంపై కిష్టారం గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు ప్రత్యేక దృష్టి పెట్టారు. శిథిలావస్థకు చేరిన మోటర్ పైపుల మరమ్మత్తు, పంచాయతీ వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం వంటి వాటిపై శ్రద్ధ పెట్టారు. గ్రామంలోని పలు కాలనీలలో మురికి నీరు నిలిచిపోయి దోమల బెడద ఎక్కువ అవడంతో ఏళ్ల తరబడి పూడికకు నోచుకోని డ్రైనేజీలను పునరుద్ధీకరిస్తూ గ్రామంలోని పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గ్రామ ప్రజల జీవనానికి ఎటువంటి అసౌకర్యం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యను పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ రాజేశ్వరి అప్పారావు తెలిపారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ శీలం నాగరాణి, పంచాయతీ ఎలక్ట్రిషన్ రహీం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు గ్రామంలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

**బూర్గంపహాడ్ మహా :** బూర్గంపాడు మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పారిశుద్ధ్య పనులను నిరంతరం కొనసాగిస్తున్నామని సర్పంచ్ మంద నాగరాజు తెలిపారు. గ్రామంలో ఎటువంటి అస్వచ్ఛత ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రోజు నుంచి ఇప్పటివరకు అవి నిరవధికంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని ప్రధాన ప్రాంతాలన్నింటిలో శుభ్రత పనులు చేపట్టి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మిల్ సెంటర్ పరిధిలోని డ్రైనేజీల్లో గత మూడు సంవత్సరాలుగా పేరుకుపోయిన మట్టిని తొలగించే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టారు. డ్రైనేజీల శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది చురుకుగా పాల్గొని



పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.

## ఏప్రిల్ 4 నాడు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ

**మందమర్రి, మహా :** క్యాతనపల్లి మునిసిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 కౌన్సిలర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే ఈ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి, భారత కమ్యూనిస్టు పార్టీ సంయుక్తంగా పోటీకి నిలబడి 14 స్థానాలను దక్కించుకున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ కేవలం 7 స్థానాలు కైవసం చేసుకోగ, ఒకరు ఇండిపెండెంట్ గా గెలుపొందారు. ఈ నేపథ్యంలో చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ వాహనంపై కొంతమంది దుండగులు రాళ్లు రువ్వారు. దీనితో పోలీసులు లాటించార్జి చేసి ఆందోళన కారులను చదరగొట్టారు. ఈ నేపథ్యంలో ఒక కానిస్టేబుల్ తలకు తీవ్ర గాయం కాగా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో కొంతమంది కాంగ్రెస్ నేతలకు గాయాలయ్యాయి. ఆ తర్వాత మున్సిపాలిటీ కార్యాలయంలో కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్ అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను ఎన్నిక చేసుకోవలసి ఉండగా జరిగిన రసభస కారణంగా అధికారులు ఎట్టకేలకు ఎన్నికను వాయిదా వేశారు. ఆ తర్వాత తమకు 14 మంది కౌన్సిలర్ల మద్దతు ఉన్న నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్, సీపీఐ నేతలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదులు చేశారు. కాగా ఎన్నికల కమిషన్ మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఎన్నికల కమిషన్ కు ఏప్రిల్ 4 నాడు ఎన్నికకు అవాంతరాలు ఏర్పడితే ఆ మరుసటి రోజు ఎన్నికలు నిర్వహించాలని ఉత్తర్వులలో పేర్కొంది. మరి అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ లు ఎలాంటి వ్యూహ, ప్రతి వ్యూహాలు రచిస్తాయో వేచి చూడాల్సిందే.

## మందమర్రిలో విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలి

**మందమర్రి, మహా :** మందమర్రి మండలం వివిధ గ్రామాలలో నెలకొన్న విద్యుత్తు సమస్యలను తీర్చాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మందమర్రి మండల అధ్యక్షులు ఎస్.కె రహీం బాబాలు కోరారు. సోమవారం మందమర్రి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి బీ.ఎస్.పి నేతలు స్థానిక ఎంపీడీవో రాజేశ్వర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్తు లైన్ ట్రాన్స్ ఫార్మర్స్ ద్వారా ప్రజలకు పెను ప్రమాదం ముంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమధ్య విద్యుత్ శాఖకు గుర్రై రెండు గేదలు మృతి చెందాయని గుర్తు చేశారు. తక్షణమే ట్రాన్స్ఫార్మర్ల వద్ద కంచెలు నిర్వహించాలని కోరారు.



అలాగే మందమర్రి మార్కెట్ లో విద్యుత్తు లైన్ లు నివాస భవనాలకు తాకే విధంగా ఉన్నాయని వెల్లడించారు. ఇలా ఉండడం ద్వారా వ్యాపారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని వారు స్పష్టం చేశారు. తక్షణమే ఆయా శాఖాధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు. నేటి సంబంధిత ఫిర్యాదును విద్యుత్ శాఖ ఇంజనీర్ కు జిల్లా కలెక్టర్ లకు పంపిస్తామని వెల్లడించారు.

## బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం భవన ఛాంబర్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 6 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయని, జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని కోరారు. అలాగే అనాధ పిల్లలను గుర్తించి వారిని వసతి గృహాలలో చేర్పించాలని సూచించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికులను గుర్తించి వారికి తగిన పారితోషకం ఇప్పించాలని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పాఠశాలలలో చేర్పించాలని, ఇటుక బట్టీల దగ్గర ఉండే పిల్లలకు పని దగ్గర ప్రదేశాలలో పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అనాధ పిల్లలు, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయా వసతి గృహాలలో చేర్పించాలని కోరారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి , అదనపు గిరిజన సంక్షేమ శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** ప్రజావాణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రజావాణి అర్జీదారులను స్వీకరించారు. చెన్నూర్ పట్టణానికి చెందిన దాసరి ప్రవీణ్ కుమార్, దాసరి రమేష్ లు తమ తాతల నుండి వస్తున్న పట్టా భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, ఈ పొరపాటును సవరించి తనకు పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. కిష్టంపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో నిజామాబాద్ నుండి జగదల్ పూర్ జాతీయ రహదారి 63 లోని కిష్టంపేట, భీమారం మధ్యలో ఉన్న జోడు వాగులపై నూతన వంతెన నిర్మించాలని కోరారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన



శ్రీనివాస్ తనకు గిఫ్ట్ దస్తావేజు, న్యాయస్థానం డిక్రీ ద్వారా సంక్రమించిన భూమి పట్టాను కొందరు అక్రమంగా రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం అశోక్ రోడ్డు కు చెందిన పాలకుర్తి రమాదేవి తన భర్త పేరిట గల భూమిని ఆయన మరణించినందున తన పేరిట విరాసత్ చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వేమనపల్లి మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ తలండి స్వరూపారాణి తాను అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన భీమనపల్లి రామచంద్రం తనకు చెన్నూర్ మండలం బాబురావుపేట గ్రామ శివారులో గల భూమి ఆన్ లైన్ భూభారతి నందు అసైన్డ్ భూమిగా చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల గ్రాట్యుటీ ఇప్పించాలి

### జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం జేఏసీ కన్వీనర్ మని రామ్ సింగ్

**బెల్లంపల్లి, మహా:** సింగరేణి సంస్థలో రిటైర్డ్ కార్మికులకు చెల్లించాల్సిన గ్రాడ్యుటి నగదును వెంటనే చెల్లించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ కు రిటైర్డ్ కార్మిక సంఘం జేఏసీ కన్వీనర్ మణిరాంసింగ్ ఆధ్వర్యంలో పలువురునాయకులు వినతిపత్రాన్ని సోమవారంనాడు జిల్లాకలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూసింగరేణి రిటైర్డ్ కార్మికుల గ్రాడ్యూటీ పై సీలింగ్ ఎత్తివేసి 20 లక్షలకు పెంచిన తర్వాత రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన పనిచేసిన కాలానికి రావలసిన సర్వీస్ గ్రాడ్యుటి చెల్లించవలసి ఉండగా సింగరేణి యజమాన్యం మొండిగా వ్యవహరిస్తూ గ్రాడ్యూటీ చట్టాన్ని కూడా పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని కార్మికుల్ని మనోవేదనకు,ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదనవ్యక్తం చేశారు. సంబంధితసమస్యపై రామగుండం ఏఎల్సి ,ఆర్ఎంసి ఉన్నతాధికారులకు సింగరేణి అనుసరిస్తున్న వైఖరిపైఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. సింగరేణి నుండి రికవరీలు చేపట్టాలని కలెక్టర్ దీపక్ కుమార్ గారికి కూడా కేంద్ర కార్మిక శాఖ ప్రాంతీయ అధికారి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ పట్టించుకోకుండా సింగరేణి రిటైర్డ్ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నది సింగరేణి రిటైర్డ్ కార్మికుల పట్ల అనౌసరిస్తున్న ద్వంద వైఖరికి నిరసనగా సత్వరమే చర్యలు తీసుకోవాలని తమ రిటైర్డ్ కార్మికులందరికీ రావలసిన గ్రాడ్యుకి బకాయిలు త్వరితంగా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి బెల్లంపల్లి, మందమర్రి ,శ్రీరాంపూర్ ఏరియాలకు చెందిన రిటైర్డ్



కార్మికులు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వగా గ్రాడ్యుటి విషయంనకు సంబంధించిన విషయాన్ని అర్థం చేసుకోకుండా సింగరేణియాజమాన్యం చెప్పినదానికే వత్తాసుపలుకుతూ ముందు మీరు సింగరేణి వాటర్ ఖాళీ చేయండని మీ గ్రాజుటీ డబ్బులు మీకు ఇప్పిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం ఏల్సి కూడా ఇచ్చిన తీర్పును కూడా సింగరేణి యజమాన్యం నడవదని చెప్పడంతో హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చారని కలెక్టర్ తో చెప్పడం జరిగిందని,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సింగరేణి యజమాన్యంతో మాట్లాడి తగు చర్యలకై సిఫారసు చేసి రిటైర్డ్ కార్మికులకు రావలసిన గ్రాడ్యూటీ బకాయాలను సింగరేణి యజమాన్యం తో ఇప్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. లేనియెడల న్యాయం జరిగేంత వరకు కలెక్టర్ కార్యాలయం ముందు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సార మురళీధర్, ఎండి అనీఫ్,నామని వెంకటస్వామి, గుడి రాజయ్య,ఎం.శంకరయ్య,మాయ మల్లయ్య, కూరపాటి గురవయ్య, గూగుల్ల సరియా, పిట్టల నరసయ్య, గాజుల రామకృష్ణ, కనుగంటి కుమారస్వామి, ఓదేలు ,బొల్లు సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్

**ఆదిలాబాద్ మహా:** అదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ & ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ఆహార ఉత్సవ కార్యక్రమాన్నినిర్వహించారు. దీనికి మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.అతిక్ బేగంతో కలిసి ఆహార ఉత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులు రాగి జావా పండ్లను వివిధ ఆకారాలలో చేపట్టిన ప్రదర్శనను తిలకించారు. అనంతరం చైర్పర్సన్ ను కళాశాల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. విద్యార్థుల వంటకాలను రుచి చూశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ డిగ్రీ చదివే విద్యార్థినిలు తమ ఆరోగ్య



పరిరక్షణకు నిత్యం పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. చదువుల్లో రాణిస్తూ జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, కోటయ్య, స్వప్న, నరేష్, కునాల్, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలి

### మందమర్రి జిఎం కార్యాలయం ముందర టీబీజీకేఎస్ ధర్నా



**మందమర్రి, మహా :** నెలకు రెండు సార్లు సింగరేణి కాలరీస్ కంపెనీలో నిదుర నిర్వహిస్తున్న బొగ్గు గని కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించాలని టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు బడికల సంపత్ కుమార్, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ లు డిమాండ్ చేశారు. సోమవారం మందమర్రి జిఎం కార్యాలయం ముందర భారత రాష్ట్ర సమితి అనుబంధం టీబీజీకేఎస్ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రతినెలకు రెండు సార్లు మెడికల్ బోర్డులను నిర్వహించాలని వారు వెల్లడించారు. మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మికుడి వారసులకు సింగరేణి నియమ నిబంధనల మేరకు అర్హత కలిగిన ఉద్యోగ నియమకాలు ఇవ్వాలని వారి పేర్కొన్నారు. గత జూలై, నవంబర్ మాసంలో నిర్వహించిన మెడికల్ బోర్డులో నిర్వహించిన మెడికల్ బోర్డులో అర్హత కలిగిన కార్మికులను అన్ ఫిట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా పేరుకుపోయిన విజిలెన్స్, మారుపేర్లు సమస్యను పరిష్కరించాలని కోరారు. మెడికల్ బోర్డు రద్దు కొరకు సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న కార్మికుల సంఖ్య దాదాపు 2 వేలకు పైగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్మికులకు తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి వారి కుటుంబాలలో కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి చెల్లించవలసిన 50 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సిహెచ్ వెంకట్ రమణ, దాసరి శ్రీనివాస్, బెల్లం అశోక్, పంజాల ఈశ్వర్, ఈద పోషం, తోట రాజిరెడ్డి, నల్వాల సమ్మయ్య, తిరుపతి, శివ నాయక్, రవి యాదవ్, బనోత్ తిరుపతి , జితేందర్ రెడ్డి వీర రెడ్డి, బైరి శంకర్, కృష్ణ, హనుమంతురావు, కరుకూరి తిరుపతి, పాని ప్రతాప్, వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక జీఎం రాధాకృష్ణకు అందజేశారు.

